క్లుప్తంగా

తనుగులలో వైద్యశిబిరం


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ కార్తీక్, సిబ్బంది

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధి తనుగుల గ్రామంలో డాక్టర్ కార్తిక్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. 48 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వర పీడితుల రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. వ్యాధులు, ఆహార అలవాట్లు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్స్ సదానందం, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు మణెమ్మ, సంపూర్ణ, పుష్పలత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్రాహ్మణి కుంట శిఖం సర్వే


సర్వే చేస్తున్న నీటిపారుదలశాఖ అధికారులు


చొప్పదండి: పట్టణ శివారులోని బ్రాహ్మణి కుంట శిఖం హద్దులను నీటిపారుదలశాఖ, రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం సర్వే చేశారు. కుంట శిఖం హద్దులు నిర్ణయించి ఆక్రమణకు గురికాకుండా చూడాలని గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు రోజులుగా సర్వే చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం సభ్యులు డీజీపీఎస్ పరికరం ఉపయోగించి అధునాతన సాంకేతిక సాయంతో హద్దులు గుర్తించారు. బుధవారం డ్రోన్ కెమెరా సాయంతో మళ్లీ సాంకేతికత ఉపయోగించి శిఖం హద్దులు నిర్ణయించారు. కుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిర్ధారించారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఈఈ సుధాకిరణ్, డీఈఈ రూప్లానాయక్, తహసీల్దార్ పి.నవీన్‌కుమార్, ఆర్ఐ నాగరాజు, నీటిపారుదల, రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు'


మాట్లాడుతున్న సంపత్, నాయకులు

తిమ్మాపూర్: తప్పులను ఎత్తిచూపితే, కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా దూషిస్తున్నారని ఎదురుదాడికి దిగితే ఇబ్బందుల పాలవుతారని, ప్రజలే బుద్ధి చెబుతారని బీఆర్‌ఎస్ దళిత నాయకులు హెచ్చరించారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో బుధవారం మాట్లాడారు. పదేళ్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన రసమయి బాలకిషన్‌పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కవ్వంపల్లి పది నెలల్లో అభివృద్ధిని అటకెక్కించారని ఎద్దేవా చేశారు. దళిత సామాజిక వ్యక్తి మరో దళితుడిపై రాజకీయం చేయడం ఆశ్చర్యకరంగా ఉందని, ఎమ్మెల్యే అనుచరులు పద్ధతి మార్చుకోవాలన్నారు. సమావేశంలో వంతడుపుల సంపత్, బోయిని కొమురయ్య, లింగాల లక్ష్మణ్, కనగాండ్ల తిరుపతి, గంట మహిపాల్, ఎలుక ఆంజనేయులు, సంగుపట్ల మల్లేశం, వడ్లూరి శంకర్, కనకం కొమురయ్య, ఖమ్మం కృష్ణ, తిరుపతి, అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే


విద్యార్థులతో ప్రిన్సిపాల్

జమ్మికుంట: ఐటీఐతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు పడతాయని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని జీఎస్‌ఆర్ ఐటీఐ ప్రిన్సిపల్ ముష్క వీరాజు అన్నారు. పట్టణంలో కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే, కాన్వకేషన్ సెరోమని ఘనంగా నిర్వహించారు. ఐటీఐ పూర్తి చేసి పలువురు జేఎల్‌ఎం, ఆర్టీసీ, రైల్వే డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ హెచ్‌ఆర్ ప్రవీణ్, గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు సతీష్, రంజిత్‌కుమార్, అంజిబాబు, మధుకర్ పాల్గొన్నారు.

పర్సు అప్పగింత

రామడుగు: మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు పద సంచలన్ నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు ఎల్లయ్య రూ.పదివేలతో పాటు ముఖ్యమైన పత్రాలున్న పర్స్ ఎక్కడో పడిపోయింది. విన్నర్స్ స్కూల్ నాల్గో తరగతి విద్యార్థి నూనె అభికి పర్స్ దొరకడంతో ఎల్లయ్యదిగా గుర్తించి అందజేశారు. బుధవారం స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్‌తో పాటుగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

క్రషర్ సామగ్రి తొలగింపు

- అనుమతి లేకుండా నిర్మాణం
- గతంలోనే అధికారులకు ఫిర్యాదు


క్రషర్ సామగ్రిని తొలగిస్తున్న గ్రామస్తులు

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ గ్రామ శివారు ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా క్రషర్ నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం గ్రామస్తులు క్రషర్ సామగ్రిని తొలగించారు. వీణవంక మండలానికి చెందిన ఓ వ్యక్తి చీపురుగుట్ట వద్ద క్రషర్ నిర్మిస్తుండటంతో గ్రామస్తులు గతంలో అభ్యంతరం తెలపడంతోపాటు అనుమతి ఇవ్వొద్దని అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి పంచాయతీ కార్యదర్శి అనుమతి ఇవ్వకపోవడంతో క్రషర్ యజమాని దూషించారని కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల రాత్రి వేళ వ్యవసాయబావుల నుంచి విద్యుత్‌ను క్రషర్‌కు వినియోగిస్తుండటంతో ట్రాన్స్‌కో సిబ్బంది కరెంట్ తీగలను తొలగించారు. వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, ధాన్యం ఆరబోసుకునే ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా క్రషర్ నిర్మిస్తున్నాడని మైనింగ్ ఏడీ, తహసీల్దార్ భాస్కర్‌కు సమచారం అందించి సామగ్రిని తొలగించి జీపీకి తరలిస్తుండగా క్రషర్ యజమాని కుటుంబసభ్యులు అడ్డుకున్నారు. భూమిపై సర్వే చేస్తామని తహసీల్దార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మైనింగ్ అనుమతులపై విచారణ చేస్తామని మైనింగ్ ఏడీ తెలిపారని గ్రామస్తులు వివరించారు.

దీపావళి సందడి


మట్టిపాత్రలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

హుజురాబాద్‌రూరల్: దీపావళి పండుగ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా, మార్కెట్ ఏరియా బుధవారం కొనుగోలుదారులతో సందడిగా మారింది. శ్రీకేదారీశ్వర, శ్రీధనలక్ష్మి పూజ, వ్రతాలు నోముకునేవారంతా పూలు ఇతర సామగ్రి కొనుగోలు చేశారు. కిరాణ, కూరగాయల మార్కెట్, పూలు, ఇతర షాపుల కొనుగోళ్ల రద్దీ కొనసాగింది. టపాసులు అమ్మేందుకు మున్సిపాలిటీ అధికారులు ప్రతి సంవత్సరం మాదిరిగానే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించారు.



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం ఎస్సీ హాస్టల్ ఎదుట మిషన్ భగీరథ గేటువాల్వ్ లీకేజీకి అధికారులు మరమ్మతు చేశారు. గేటువాల్వ్‌కు లీకేజీ కథనం ఈ నెల 23న సాక్షిలో ప్రచురితం కావడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి నర్సయ్య లీకేజీకాకుండా మరమ్మతు చేయించారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

సహకార సంఘాలు బలోపేతం కావాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: ప్రాథమిక సహకార సంఘాలు బలోపేతం అయితేనే రైతులకు మేలు జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. నుస్తులాపూర్‌లో సింగిల్ విండో ఆధ్వర్యంలోని పెట్రోల్‌బంక్‌ను జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి బుధవారం పునఃప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సింగిల్ విండోల అభివృద్ధిలో సభ్యులు భాగస్వామ్యం కావాలని, బంక్ విజయవంతంగా నడిస్తే సింగిల్ విండో ఆర్థికంగా బలోపేతమవుతుందని, సభ్యులు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. వాహనదారులు, ట్రాక్టర్ల యజమానులు, సంఘం సభ్యులు బంక్ వినియోగించుకోవాలని కోరారు. సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, చిరంజీవి, బండారి రమేశ్, ఆశిక్ పాషా, సింగిల్ విండో , డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: బీఆర్‌ఎస్ పోరాట ఫలితంగానే ప్రజల మీద విద్యుత్ భారం తప్పిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రజలపై రూ.18,500 కోట్ల భారం మోపేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయగా బీఆర్‌ఎస్ వాదనలతోనే ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ఎన్నికల ముందు హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. రైతుబంధు జాడలేదని, రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదనివిమర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి


చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. అనంతరం చొప్పదండి చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. రూ.72 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతిగౌడ్, పురం రాజేశం, మునిగాల సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు
న్యాయకత్వ లక్షణాలు అవసరం

హుజురాబాద్‌రూరల్: మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలున్నాయని, విద్యార్థులకు చదువుతోపాటు ఇతర న్యాయకత్వ లక్షణాలు అవసరమని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. ఏదైనా పనిని సమర్థవంతంగా, నిర్ణీత సమయంలో పూర్తిచేసే సామర్థ్యం ఉండాలన్నారు. మండలంలోని సింగపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం క్యామ్స్ ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడారు. ముఖ్య అతిథిగా కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి. శ్రీకాంత్ హాజరై మాట్లాడారు. అనంతరం గతేడాది యూనివర్సిటీ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, క్యామ్స్ ఈసందర్భంగా నిర్వహించిన సాంకేతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ మెకానికల్ ఇంజినీరింగ్ డాక్టర్ ఎంవీ.సతీశ్‌కుమార్, కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాజేశ్వరరావు, మెకానికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఎం.వెంకటేశ్, విద్యార్థి సెక్రటరీ ప్రశాంత్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.మల్లయ్య, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలతో ఆదాయం


సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారి సునీత

హుజురాబాద్‌రూరల్: ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా మునగసాగుచేస్తే పంట చేతికి వచ్చే మూడేళ్ల వ్యవధిలో ఆదాయం పొందవచ్చని డివిజన్ వ్యవసాధికారి సునీత అన్నారు. మున్సిపల్ పరిధి ఇప్పలనర్సింగాపూర్ గ్రామంలోని జీకే రైతుమిత్ర సమన్వయ సమితి రైతు గూడూరి స్వామిరెడ్డి ఆయిల్‌పామ్‌ను ఏవో భూమిరెడ్డి, ఏఈవో నిఖిల్‌కుమార్ కలిసి బుధవారం సందర్శింరు. వానాకాలం పచ్చిరొట్ట, జీలుగ అలికిన వరి పొలాన్ని గమనించి ఉపయోగాలను తెలియజేశారు. పంట మొళ్లను కాలచకుండా కలియదున్నాలని, వరికొయ్యలను కాలచకుండా పొలంలోనే మురగనివ్వడం వల్ల ఎరువుగా పనిచేస్తుంది. పంటకు ఉపయోగపడే సూక్ష్మజీవులకు ఆవాసంగా ఉంటుందన్నారు. క్షేత్ర సందర్శనలో అధికారులతో పాటు రైతులు దండ సదాశివ రెడ్డి, కంప కొమురయ్య, యాల్ల రాజిరెడ్డి, దండ వెంకట్ రమణారెడ్డి, గూడూరి చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

చిగురుమామిడి: కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పార్టీమండలశాఖ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ధాన్యం పోసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం చేయకపోవడంతో ధాన్యం దళారుల పాలవుతోందని, దీంతో రైతులే నష్టపోతున్నారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ రమేశ్‌కు పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భూపతిరెడ్డి, మహేందర్‌రెడ్డి, తిరుపతి,లక్ష్మీనారాయణ, రాజేశం, రాజిరెడ్డి, శివప్రసాద్, రమేశ్, తిరుపతి, వేణు, ఎస్కే సిరాజ్‌పాషా, కొమురయ్య, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల భిక్షాటన


భిక్షాటన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: స్కాలర్‌షిప్ ప్రభుత్వ భిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు అన్నారు. బుధవారం నగరశాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి భిక్షాటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బకాయిలను చెల్లించకపోవడంతో విద్యార్థుల జీవితాలకు శాపంగా మారిందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకానికి తూట్లు పొడవడం సిగ్గుచేటని, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. విద్యార్థులకు ఫీజులు రాని కారణంగా యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నాయని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. బకాయిలు విడుదల చేయకుంటే మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజయ్, నగర సంయుక్త కార్యదర్శి రాయుడు,శివ, నగర ఉపాధ్యక్షులు అనురాగ్, అంజి, నగర హాస్టల్స్ కన్వీనర్ అభిలాశ్, కో కన్వీనర్ జశ్వంత్, రాజ్‌కుమార్, మనీ, రాఘవ, రంజిత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ


షూ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కరీంనగర్‌కు చెందిన వ్యాపారవేత్త ఆసంపల్లి శ్రీనివాస్ తనతల్లి లక్ష్మి ఫౌండేషన్ ద్వారా రూ.పదివేలు విలువ గల షూ అందజేయగా పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం కిషన్ నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు తి రుపతి, మాస్టర్ ట్రైనీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సంపత్, ఉపాధ్యాయులు స్వరూప, సునీత, వాణి లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను విస్మరించొద్దు

హుజురాబాద్‌రూరల్: సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి విమర్శించారు. హుజురాబాద్ మండల ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం బుధవారం కొప్పుల శంకర్ అధ్యక్షతన ప్రతాప సాయిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ధరలను అరికట్టడంలో కేంద్రం విఫలమైందని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు రాకపోగా పదేళ్లలో సుమారు 18 లక్షలమంది ఉద్యోగులను తొలగించారని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు రమేశ్, ఎండీ అజ్జు, కొమురెల్లి మల్లు, మధునమ్మ, చంద్రయ్య, శ్రీకాంత్, ప్రతాప శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై సమావేశం

శంకరపట్నం: ఓటరు నమోదుపై ఆయా రాజకీయ పార్టీ నాయకులతో తహసీల్దార్ భాస్కర్ సమావేశం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారికి ఓటుహక్కు కల్పించడం, చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగింపుపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఆరీఫ్, శ్రావణ్, సాయి ప్రకాశ్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయొద్దు

హుజూరాబాద్‌రూరల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీసు అధికారులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలకు సంబంధించి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సందమల్ల నరేశ్ బుధవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్నటి ఆదరణ ఓర్వలేకనే ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఆరోపణలు అవాస్తమని తెలుపుతూ బహిరంగ లేఖలో పలు ప్రశ్నలు సంధించారు. కార్యక్రమంలో ముక్క రమేష్,చల్లూరి విష్ణువర్ధన్, అనిల్,మిడిదొడ్డి రాజ్‌కుమార్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

శంకరపట్నం: పీఎం మత్స్యకిసాన్ సమృద్ధి యోజనకు కామన్ సర్వీస్ సెంటర్‌లో మత్స్యకారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాశ్ సూచించారు. మత్స్యకారులకు రుణాలు, విద్యావంతులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. కేశవపట్నం కామన్ సెంటర్‌లో కొందరు పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.

సంక్షిప్త వార్తలు

- **చర్యలు తీసుకోవాలి**

జమ్మికుంట: పట్టణంలోని రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రాము అన్నారు. జమ్మికుంట పట్టణంకు వ్యాపార కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు ఉందని నిత్యం వందలాది గ్రామాల ప్రజలు పలు అవసరాల నిమిత్తం పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారని గాంధీ చౌక్ నుంచి మోత్కుల గూడెం చౌరస్తా వరకు రద్దీగా ఉంటుందన్నారు. మున్సిపల్, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

- **పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి**

చొప్పదండి: పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని శేఖర్ రావు కోరారు. బుధవారం చొప్పదండిలో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ట్రస్మా తరుపున ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

- **మినీ గూడ్స్ ట్రాలీ అసోసియేషన్**

తిమ్మాపూర్: మినీ గూడ్స్ ట్రాలీ అసోసియేషన్ డ్రైవర్స్, ఓనర్స్ ఎన్నికలు బుధవారం కరీంనగర్‌లో నిర్వహించారు. అధ్యక్షుడిగా కుక్క మురళి, ప్రధాన కార్యదర్శిగా నరాల రాజయ్య, ఉపాధ్యక్షుడిగా గూడ తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహకరించిన అసోసియేషన్ సభ్యులకు నూతన కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు. సంఘం అభివృద్ధికి పాటుపడతామన్నారు.

- **సీపీఎం జమ్మికుంట కార్యదర్శిగా అశోక్**

జమ్మికుంట: సీపీఎం జమ్మికుంట కార్యదర్శిగా మున్సిపల్ పరిధి మోత్కులగూడెం గ్రామానికి చెందిన శీలం అశోక్‌ను కమిటీ సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

- **సివిల్‌రైట్స్ డే**

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్‌లో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎండీ. ఫహీమొద్దీన్ మాట్లాడారు. అంటరానితనం అవలంబిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కులమత భేదం లేకుండా ప్రజలు కలిసిమెలసి జీవించాలన్నారు.

ఇల్లందకుంట: ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తహసీల్దార్ రాణి అన్నారు. మర్రివానిపల్లిలో నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో మాట్లాడారు.

గంగాధర: ప్రజల మధ్య కులవివక్ష ఉండకూడదని అధికారులు సూచించారు. రంగరావుపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు.

గన్నేరువరం(మానకొండూర్): అంటరానితనం చట్టరీత్యా నేరమని, దళితులపై కులవివక్ష చూపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గిర్దవార్ రజినీకాంత్ రెడ్డి అన్నారు. గన్నేరువరంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.

శంకరపట్నం: ప్రభుత్వ భూమి పేదలకు పట్టా చేసి ఇవ్వాలని దళితులు మొరపెట్టుకున్నారు. మండలంలోని మక్త గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.

- **సమగ్ర సర్వేపై శిక్షణ**

హుజూరాబాద్‌రూరల్: సమగ్ర కుటుంబ సర్వేను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆర్డీవో రమేశ్‌బాబు అన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో సర్వే ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చారు.

గంగాధర: గ్రామాలలో నవంబర్ 6 నుంచి నిర్వహించే సామాజిక ఆర్థిక సర్వే విధానంపై సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వేపై ముందుగా గ్రామసక్తులకు అవగాహన కల్పించాలన్నారు.

జమ్మికుంట: సమగ్ర కుటుంబ సర్వేపై మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

రామడుగు: రామడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేపై ఎన్యూమరేటర్స్‌కు శిక్షణ ఇచ్చారు. సర్వేలో ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయి సమాచారం సేకరించాలని ఎంపీడీవో రాజేశ్వరీ సూచించారు.

సైదాపూర్: వెన్కెపల్లి ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో అధ్యక్షతన కులగణనపై శిక్షణ ఇచ్చారు.

శంకరపట్నం: మడలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, విద్య కులగణనపై ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చారు.

- **బస్సు సౌకర్యం కల్పించాలని వినతి**

గన్నేరువరం(మానకొండూర్): కరీంనగర్ నుంచిజంగపల్లి, మాదాపూర్ మీదుగా గన్నేరువరం మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్టీసీ ఆర్‌ఎం భూపతిరెడ్డికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు.

- **కరపత్రం ఆవిష్కరణ**

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో బుధవారం ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహాసమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించారు. నవంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

- **గీత కార్మికుడికి గాయాలు**

మానకొండూర్: మండలంలోని కొండపలకల గ్రామానికి చెందిన గీత కార్మికుడు జనగాం నరసయ్య గౌడ్(55) బుధవారం గ్రామ సమీపంలో ఈతచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు.

- **లక్ష్మీపూర్‌లో..**

మానకొండూర్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వరిగడ్డి కట్టలు కట్టే మిషిన్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఉప్పారపు మనోజ్ చేయి మిషన్‌లోకి వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

- **ఆర్థికసాయం**

గంగాధర: మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బుధవారం పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ అనంతరెడ్డి రూ. పదివేలు అందించారు. నందగిరి గ్రామానికి చెందిన ములుగూరి తిరుపతి 2000–01 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివాడు. ఇటీవల నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విషయం తెలియడంతో ఆర్థికసాయం చేశారు.

- **కోచ్‌ను అభినందించిన గ్రామస్తులు**

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పోతరవేన దేవిక రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల ఖోఖో పోటీలకు కోచ్‌గా వ్యవహరించడం పట్ల మండల అధికారులు, గ్రామస్తులు అభినందించారు. ఈ నెల 28 నుంచి 30వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో పోటీలు జరిగాయి. పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కోచ్‌గా దేవిక వ్యవహరించారు. దేవిక సిరిసిల్లలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఖోఖోలో దేవిక రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారు.

- **దీపావళి వేడుకలు**

రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్, రామడుగులోని విన్నర్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి జరుపుకున్నారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్‌రెడ్డి, విన్నర్స్ స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్‌గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.